క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం



దుగ్గొండి : మండలంలోని శివాజీనగర్ గ్రామంలో ప్రతిమ ఆస్పత్రి వారి సౌజన్యంతో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 100 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగంపల్లి ఉమరవీందర్, బాలవికాస ప్రతినిధులు శ్రీదేవి, రజిత, దేవేంద్ర, రమ, ప్రతిమ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



పర్వతగిరి : పర్వతగిరి ఎస్సైగా వీరభద్రరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 2014బ్యాచ్‌కు చెందిన వీరభద్రరావు గతంలో నర్మెట, వేలేరు, చిట్యాల, శాయంపేట పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిర్వర్తించి పర్వతగిరికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఎస్సై వీరభద్రరావుకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

త్రీడీ మిర్రర్ ఏర్పాటు



పర్వతగిరి : మండలంలోని కొంకపాకలో ప్రమాదాల నివారణకు గ్రామ మలుపుల వద్ద బుధవారం త్రీడీ మిర్రర్‌లు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ వర్కల రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంకపాకలో మూలమలుపులు ఎక్కువ ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. దీంతో ప్రమాదాలు నివారించడానికి రెండు ప్రమాదకరమైన మూలల వద్ద గ్రామపంచాయతీ నిధుల ద్వారా త్రీడీ మిర్రర్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రంగు రంజిత్‌కుమార్, వార్డు సభ్యులు రమేష్, వివేక్, కృష్ణమూర్తి, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నర్సంపేట : నర్సంపేటలోని 13వ వార్డుకు చెందిన అంకం సాంబయ్య బుధవారం మృతి చెందాడు. కాగా సాంబయ్య మృతదేహాన్ని మాజీ ఎంపీపీ, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు రుద్ర ఓంప్రకాశ్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పద్మశాలి సంఘం తరపున రూ.5వేలు, మాజీ ఎంపీపీ రూ.2వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో శ్రీరాముల శంకరయ్య, బాల్నె సుభాష్, గోక రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరిలో..



పర్వతగిరి : మండలంలోని బూర్గుమళ్ల గ్రామానికి చెందిన నాళ్లం జయాకర్‌గౌడ్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా బుధవారం జయాకర్ దశదిన కర్మ సందర్భంగా విశ్వభారతి హైస్కూల్‌లో 1996–97 పదో తరగతి బ్యాచ్ మిత్రులు బాధిత కుటుంబానికి అండగా ఉంటామని రూ.1లక్ష 50వేలు జమచేసి చెక్‌ను అందజేశారు.

పరామర్శ



నల్లబెల్లి : మండలంలోని ముచ్చింపుల, రుద్రగూడెం, మూడుచెక్కలపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయన వెంట రేవూరి నర్సింహారెడ్డి, బొట్ల పవన్, వల్లే రమేష్, వేముల రాజు, మామిండ్ల ఐలయ్య, కుమారస్వామి, దయాకర్, సంకినేని రమేష్, బొట్ల రమేష్,, తప్పెట్ల పవన్, కళ్యాణ్, ఈర్ల నాగరాజు, వక్కల శివ కుమార్, పరిపాటి సాయి కుమార్, పరుపాటి కుమార్ స్వామి నాయకులు తదితరులు ఉన్నారు.

సన్మానం

సంగెం : మండల కేంద్రానికి చెందిన దళిత రత్న అవార్డు గ్రహీత మేదరి భవానిని బుధవారం ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. భవాని రక్తదాన శిబిరం, వివిధ సామాజిక రంగాల్లో చేసిన సేవలను గుర్తించి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆమె దళితరత్న అవార్డు అందుకున్నది.



నర్సంపేట రూరల్: నినాదాలు చేస్తున్న కార్మికులు



నల్లబెల్లి: దీక్షలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు



ఖానాపురం: నిరసన తెలుపుతున్న కార్మికులు

వర్షంలోనూ సమ్మె

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

నర్సంపేట రూరల్ : జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నర్సంపేట మండల జేఏసీ అధ్యక్షుడు పున్నం ఆనంద్ అన్నారు. నర్సంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో జోరువానలో సైతం జీపీ కార్మికుల దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్మికులు యాకుబ్, శ్రీను, కృష్ణ, మహేందర్, చిన్ని, రాధా, రేణుక, లత, కళ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి

చెన్నారావుపేట : జీపీ కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్, ఎంసీపీఐయూ మండల నాయకుడు జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ హైస్కూల్‌లో కాంగ్రెస్, ఎంసీపీఐయూ, సీఐటీయూ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అబ్బదాసి అశోక్, రాజు, రవి, మహేష్‌కుమార్, రాజేందర్, సాంబయ్య, అనిల్ ఉన్నారు.

పర్వతగిరి : మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన పారిశుద్ధ్య కార్మికుల సమ్మెను వర్షాన్ని సైతం లెక్క చేయకుండా 14వ రోజు కొనసాగించారు. ఈ సందర్భంగా జీపీ కార్మికుల మండల జేఏసీ అధ్యక్షుడు నకిరేకంటి రామచందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చేంత వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు.

నల్లబెల్లిలో..

నల్లబెల్లి : జీపీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలో చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఎండీ యాకుబ్ పాషా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కారించే వరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. సమ్మెలో మండల ప్రధాన కార్యదర్శి పడాల రాజు, ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ల వెంకటేశ్వర్లు, నాయకులు దుర్గనాల రాజు కుమార్, పులి చక్రపాణి, గడ్డమీది తరుణ్, ఈర్ల రవి, రాజుకుమార్, కుమారస్వామి, రాజు, కిషన్ పాల్గొన్నారు.



పర్వతగిరి: వర్షంలో సైతం సమ్మెలో పాల్గొన్న గ్రామ పంచాయతీ కార్మికులు

ఖానాపురంలో..

ఖానాపురం : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం వర్షంలోనూ కొనసాగించారు. ఈ సందర్భంగా కార్మిక మండల జేఏసీ అధ్యక్షుడు కాసు యాకయ్య మాట్లాడుతూ కార్మికుల పట్ల కఠినంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఉస్మాన్, అనిల్, వీరన్న, స్వామి, విజయ్, రాజు, జంపయ్య, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

సంగెంలో..

సంగెం : తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని జీపీ కార్మికులు హెచ్చరించారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా రోజంతా నిలబడి నిరసన వ్యక్తం చేశారు. మండల కారోబార్, సిబ్బంది జేఏసీ నాయకులు పోశాల రమేష్, గుగులోత్ సుమన్, వల్లెం సుధన్‌రెడ్డి, జక్కా వీరస్వామి, జాటోత్ నరేందర్, ఎరుకల రాజమౌళి, బొమ్మెర రవి, పాతూరి వెంకట్‌రావు, దామెర నరేందర్, మేడిది వెంకటేశ్వర్లు, చిర్ర భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేటలో..

రాయపర్తిలో..

రాయపర్తి : రోజంతా వర్షం కురుస్తున్నా జీపీ కార్మికులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప్పలయ్య, లక్ష్మణ్, గారె ఉపేందర్, శ్రీను, మహాత్మ, సంతోష్, రత్నాకర్, సంపత్, పద్మ, రాములు, ఎల్లయ్య, బాబు, రాజు, అఖిల్, రమ, బాలాజీ, మహేందర్, నరహరి, యాకయ్య, మల్లయ్య, వీరస్వామి, ఐత కోమల, నర్సమ్మ, జ్యోతి, యాకాంతం, మధు, కుమార్ పాల్గొన్నారు.

విద్యా వ్యతిరేక విధానాలను విడనాడాలి

చెన్నారావుపేట : విద్యా వ్యతిరేక విధానాలను విడనాడాలని డీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఆంగోత్ భద్రయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ దశల వారి కార్యక్రమాలలో భాగంగా భోజన విరామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పీఆర్‌సీ వేసి జూలై 1 నుంచి అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానం వ్యాపారీకరణ, కాషాయికరణ పెంచేదిగా ఉందన్నారు. శాస్త్రీయ విలువలతో కూడిన విద్యా విధానం ప్రవేశపెట్టాలన్నారు. 3 నుంచి 18 సంవత్సరాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాలన్నారు.జాతీయ పెన్షన్ పథకం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ముప్పుగా మారిందన్నారు. నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలన్నారు. పీఆర్‌సీ రెండో సవరణ సంఘం ఏర్పాటు చేయాలన్నారు.ఈ నిరసనలో కొంరయ్య, ఉమాశంకర్, యాకయ్య, భద్రయ్య, కట్టస్వామి, వెంకటేశ్వర్లు, రవి, నర్సయ్య, సాంబయ్య, రోజారాణి, మంజుల రాణి, ఝాన్సీలు ఉన్నారు.

పీఆర్సీ కమిటీని నియమించాలి



గీసుకొండ: ఎమ్మార్సీ వద్ద నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

గీసుకొండ : ప్రభుత్వం వెంటనే పీఆర్‌సీ కమిటీని వేసి ఐఆర్‌ను మంజూరు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) నాయకులు బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. తమ డిమాండ్లతో కూడిన కరపత్రాలు, బ్యానర్లను ప్రదర్శించారు. గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లోని కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని, ఇంగ్లిష్ మీడియానికి ప్రత్యేకంగా ఉపాధ్యాయులను, ఖాళీ స్థానాల్లో విద్యావలంటీర్లను, పారిశుద్ధ్య కార్మికులను నియమించాలన్నారు. మండల అధ్యక్షుడు శ్రీనివాసచారి, నాయకులు నటరాజ్, కనకస్వామి, లక్ష్మీపతి, రవీందర్, పిట్టోభ, ఉషారాణి, శ్రీదేవి, విజయలక్ష్మి, నమ్రత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

చెన్నారావుపేట : నులి పురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయాలని డాక్టర్ సరోజ అన్నారు. ఈ మేరకు మండలంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, ఉపాధ్యాయులకు, వైద్యసిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..1–19 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారులకు ఈ మాత్రలు నేడు(గురువారం)వేయడం జరుగుతుందన్నారు. అన్ని పాఠశాలలో, అంగన్‌వాడీ సెంటర్లు, జూనియర్ కళాశాలల్లో ఈ మాత్రలు మధ్యాహ్నం భోజనం తర్వాత వేయడం జరుగుతుందన్నారు. 8,714 మందికి ఈ మాత్రలు వేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రైతుల రుణమాఫీ ఏమాయే..?

నెక్కొండ : గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఇచ్చిన రైతు రుణమాఫీ ఏమైనట్లని, మాటలు తప్పా.. చేతల్లో చూపడం లేదని టీపీసీసీ సభ్యుడు, డోర్నకల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ సాంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ఆరోపించారు. రైతు రుణమాఫీ, 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని కేసీఆర్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని, తక్షణమే రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్‌తో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించగా ఆయన పాల్గొని, మాట్లాడారు. కార్యక్రమంలో బక్కి అశోక్, రావుల హరీష్‌రెడ్డి, పెండ్యాల హరిప్రసాద్, గై లక్ష్మణ్, లావుడ్యా తిరుమల్, జాటోత్ భిక్షపతి, చెన్నకేశవులు, మహిపాల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఉసురు కేసీఆర్‌కు తాకుతుంది

చెన్నారావుపేట : రైతుల ఉసురు కేసీఆర్‌కు తాకుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ లిక్కర్ కేసును పక్కదోవ పట్టించడానికే ఉచిత విద్యుత్ విషయంలో రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. బీజేపీ,బీఆర్‌ఎస్ లోపాయికార ఒప్పందంతో విషయాన్ని పక్కదోవ పట్టించడానికే 24 గంటల ఉచిత విద్యుత్‌ను తెరపైకి తెచ్చి మరోసారి రైతులను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తోందన్నారు. ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి గెలిపించాలని కోరారు.



నెక్కొండ: ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వర్షపు నీటితో వీధులు జలమయం



వర్ధన్నపేట: వీధిలో నిలిచిన వర్షపు నీరు



చెన్నారావుపేట: పాత ముగ్ధుపురంలో..

వర్ధన్నపేట : వర్ధన్నపేట మున్సిపల్‌లో ఒక్క రోజు వానకే కాలనీలు జలమయమై చెరువులను తలపిస్తున్నాయి. మంగళవారం నుంచి కురుస్తున్న ముసురుకు పట్టణంలోని కాలనీలు, జాతీయ రహదారి వరంగల్–ఖమ్మం పక్కనే ఉన్న ఓ వీధిలో వర్షపు నీరు నిలిచి జలమయంగా మారింది. అదే విధంగా డీసీ తండా శివారు తాళ్లకుంట తండాలో బానోత్ చిన్నా ఇంట్లోకి వర్షపు నీరు చేరింది.

అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు సాగు చేసిన పంటలకు ప్రాణం రావడంతో వారు ఊరట చెందారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో ఆందోళనకు గురయ్యారు. మంగళ, బుధవారాల్లో వర్షం కురవడంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : రెండు రోజులుగా కురుస్తున్న వర్షపు ముసురుకు మండలంలోని పలు వీధులు బురదమయంగా మారి, నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాత ముగ్దుంపురం గ్రామంలోని 4వ వార్డు దారిలో నీరు నిలవడంతో సమీప ఇంటి గోడలు కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షం కురిసినప్పుడు ఇల్లు మొత్తం నీటితో నిండుతోందన్నారు. రోడ్డు వెడల్పులో భాగంగా ఎత్తు పెంచడంతో డ్రెయినేజీ లేక రోడ్డుపైనే నీరు నిలుస్తోంది. పాలకులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వార్డుసభ్యులు ఆరోపిస్తున్నారు. వెంటనే నీరు బయటికి పోవడానికి ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు.

ముసురు వాన

రాయపర్తి : మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వాన ముసురుకుంది. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కురిసిన వర్షానికి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

వర్షాలతో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని ఎస్సై విజయ్‌కుమార్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అతి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నందున అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాల కారణంగా నిండుతున్న చెరువులు, కుంటల వద్దకు తమ పిల్లలను వెళ్లనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. పురాతన ఇళ్ల గోడలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్దకు తమ పిల్లలను వెళ్లనీయకుండా చూడాలని కోరారు.

తొలిసారి అధిక వర్షపాతం

నల్లబెల్లి : మండలంలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపిలేకుండా వర్షం కురవడంతో జనజీవనం స్తంభించింది. ఈ వానాకాలం సీజన్‌లో తొలిసారిగా బుధవారం 70.2మి.మీ వర్షపాతం నమోదు అయింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువులు, కుంటల్లోకి వరదనీరు చేరడంతో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది.

‘ఎదుగుదల ఓర్వలేకనే’

వర్ధన్నపేట : ఎమ్మెల్యే అరూరి రమేష్ ఎదుగుదలను చూసి ఓర్వలేక టికెట్ ఇవ్వొద్దని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేద జన భూ సంస్కరణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కి గోపాల్, దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తుమ్మల కుమారస్వామి అన్నారు. బుధవారం వర్ధన్నపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇదివరకు దొరలు ఎమ్మెల్యేలుగా గెలిచినా వారి పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. అరూరి రెండు సార్లు గెలిచినా టికెట్ ఇవ్వొద్దని కొంత మంది చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి

సంగెం : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ యూత్ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని వచ్చే ఎన్నికల్లో లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. కొందరు ఉద్యమకారుల పేరుతో డబ్బుల వసూళ్ల కోసం డ్రామాలు ఆడుతున్నారని, ఈ విషయాన్ని గ్రహించి ఉద్యమకారుల పేరుతో గ్రామాల్లోకి వస్తున్న వారిని తరిమి కొట్టాలని యూత్ నాయకులకు పిలుపునిచ్చారు. ప్రతి పక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో తిప్పి కొట్టాలని సూచించారు. ఈ ఆదివారం నిర్వహించే సమావేశానికి ప్రతి గ్రామం నుంచి 20 మందికిపైగా రావాలని కోరారు. భారత జాగృతి అధ్యక్షుడు యార బాలకృష్ణ, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం, ఉపాధ్యక్షుడు పోడేటి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి బొమ్మాల శంకర్, చంద్రశేఖర్, శరత్, భరత్, అశోక్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సారంగపాణి

ఓటరు నమోదును సక్రమంగా నిర్వహించాలి



శిక్షణ ఇస్తున్న తహసీల్దార్ రియాజుద్దీన్

దామెర : ఓటరు నమోదు కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్ ఎండీ.రియాజుద్దీన్ సూచించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో బూత్ స్థాయి అధికారులకు(బీఎల్ఓ)లకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణలో భాగంగా నూతన ఓటరు నమోదు, సవరణలు, మృతిచెందిన ఓటరు పేర్లను తొలగించడం, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఉపయోగించే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు.. 2023అక్టోబర్ 1, నాటికి 18సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. నూతన ఓటరు నమోదు కోసం ఫారం–6, మార్పులు చేర్పుల కోసం ఫారం–8ను ఆన్‌లైన్‌లో కాని, నేరుగా బీఎల్ఓలకు సమర్పించాలని వెల్లడించారు. నమోదు ప్రక్రియలో భాగంగా తప్పులు దొర్లకుండా చూడాలని సూచించారు. నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. శిక్షణలో నాయబ్ తహసీల్దార్ రామకృష్ణ, ఆర్ఐ భాస్కర్ రెడ్డి, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీని వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : ఆరోగ్యశ్రీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచిందన్నారు. ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు కొత్త డిజిటల్ కార్డులను అందించడానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ నిర్ణయించిందని, లబ్ధిదారుల కేవైసీ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షలకు పెంచినందుకు సీఎం కేసీఆర్, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

సంఘం అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

రెడ్డి మహిళా పరపతి సంఘం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు రెడ్డి కార్యాలయ వేదిక ప్రాంగణంలో రెడ్డి మహిళా పరపతి సంఘం అధ్యక్షురాలు ఎర్ర ఊర్మిళ అధ్యక్షతన బుధవారం సంఘం పదో వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపు జైపాల్‌రెడ్డి, అంద్రు రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి, రామసహాయం శ్రీదేవి, రాయిడి కీర్తి, కంది గోపాల్‌రెడ్డి, ఎర్ర యాకూబ్‌రెడ్డి, ఎర్ర జగన్ మోహన్‌రెడ్డి, గాలి సువర్ణ, మోతె అరుణాదేవి, కాసర్ల జయప్రద, నల్లా భారతి, మోతె నీరజ, కంది విజయ, గంట గీత, బైరెడ్డి హైమావతితో పాటు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బీఆర్‌ఎస్‌లో చేరికలు

ఖానాపురం మండలం బాలుతండా గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఖానాపురం ఎంపీపీ ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్, బాలుతండా గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

ఖానాపురం మండలం వేపచెట్టుతండా గ్రామానికి చెందిన గుగులోత్ భిక్షపతి బీఆర్‌ఎస్ సభ్యత్వం తీసుకుని ప్రమాదశాత్తు మృతి చెందాడు. కాగా, బీఆర్‌ఎస్ పార్టీ ద్వారా మంజూరైన రూ.2లక్షల చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన భార్య గుగులోత్ పార్వతికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అందజేశారు.

ఎమ్మెల్యే పరామర్శ..

దుగ్గొండి : నాచినపల్లి పీఏసీఎస్ సీఈఓ ములుక రాజయ్య 10 రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. కాగా, మృతుడి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బుధవారం పరామర్శించి రూ. 10 వేల ఆర్థికసాయాన్ని అందించారు. జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల, సుకినె రాజేశ్వర్‌రావు, ఎన్నారై శానబోయిన రాజుకుమార్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగేటి అశోక్, తోటకూరి రాజు, ఉపసర్పంచ్ రాజిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ జనార్దన్ రెడ్డి. శ్యాంసుందర్, గోపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలి



సంగెం : మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించి సమాజంలో గౌరవంగా జీవించాలని ఎంపీపీ కళావతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కృష్ణవేణి మహిళా పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం 18వ వార్షిక మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలంత సాధికారత వైపు అడుగులు వేయాలన్నారు. సంఘానికి ఈ ఏడాది రూ 1.96, 835లు లాభాలు ఆర్జించినట్లు తెలిపారు. సర్పంచ్ గుండేటి బాబు, ఎంపీటీసీ మల్లయ్య, రాయపురం మల్లికాంబ, వార్డు సభ్యులు సుజాత, రేణుక, పద్మ, సీసీ సురేష్, వీఓఏ విజయ మహిళలు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్, మైక్‌సెట్ అందజేత



గీసుకొండ : మండలంలోని మచ్చాపూర్‌లో పలు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం సొంత ఖర్చుతో నోట్‌బుక్స్, మైక్‌సెట్ అందించారు. లక్క కుమారస్వామి, అప్పని సదానందం, బోడకుంట్ల కుమారస్వామి, బిల్ల జనార్దన్, ముక్కెర పెద్దిరాజు, టప్పకాని యాకయ్య, పత్తిపాక చంద్రశేఖర్, బిల్ల ప్రవీణ్‌కుమార్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.